

విద్యార్థులకు గుర్తింపు కార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే గండ్ర. పక్కన కలెక్టర్



భూపాలపల్లి పాఠశాలలో అల్పాహారం తింటూ విద్యార్థుల ఆనందం

# పిల్లల ఆరోగ్యానికే బ్రేక్‌ఫాస్ట్

- ఈ పథకంతో విద్యార్థుల్లో పౌష్టికాహార లోప నివారణ
- ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గనున్న డ్రాపౌట్స్
- దసరా సెలవుల అనంతరం అన్ని సర్కారు బడుల్లో అమలు
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- నిర్దేశించిన మెనూ ప్రకారం అల్పాహారం అందిస్తాం: కలెక్టర్ భవేశ్‌మిశ్రా

భూపాలపల్లి రూరల్, అక్టోబర్6: బడి పిల్లల ఆరోగ్యానికే రాష్ట్ర ప్రభుత్వం సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీంను అమలు చేస్తున్న దని, దీంతో పౌష్టికాహార లోపాన్ని నివారించడంతోపాటు విద్యార్థుల డ్రాపౌట్ శాతాన్ని తగ్గించి వారి సామర్థ్యాన్ని మెరుగుపరచవచ్చని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటర మణారెడ్డి అన్నారు. శుక్రవారం భూపాలపల్లి ఉన్నత, ప్రాథ మిక పాఠశాలలో సీఎం అల్పాహార పథకాన్ని కలెక్టర్ భవేశ్ మిశ్రాతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటు న్న 1 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు అల్పాహా రం అందించి వారి ఆకలి బాధలు తీర్చుతున్నామని అన్నా రు. దేశంలో ఎక్కడైనా ఒక మంచి కార్యక్రమం జరిగితే మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని, మన ఊరు- మన బడి కార్యక్రమం కింద ప్రభుత్వ పాఠశాలల్లో 12 రకాల మౌలిక వసతులు కల్పించారని అన్నారు. గతంలో ఉన్న 200 గు రుకుల రెసిడెన్షియల్ పాఠశాలలను నేడు 1050కి పెంచి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందిస్తున్నామ ని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడంతో పాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనాన్ని సర్కారు అందిస్తుండడంతో విద్యార్థులు సంతోషంగా, ఆరో గ్యంగా ఉన్నారని పేర్కొన్నారు. దేశంలో నూతన పథకాలను అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రం ముందు వరసలో ఉందని ఎమ్మెల్యే గండ్ర అన్నారు. కలెక్టర్ భవేశ్ మిశ్రా మా ట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించడం వల్ల చక్కగా చదువు కుంటారని, దీంతో శారీరకంగా, మానసికంగా ఎదుగుతార ని అన్నారు. జిల్లాలోని 438 ప్రభుత్వ పాఠశాలల్లో సీఎం అల్పాహార పథకాన్ని దసరా సెలవుల అనంతరం ప్రారంభి స్తామని, నిర్దేశించిన మెనూ ప్రకారం అందజేయనున్నట్లు చెప్పారు. పట్టణ ప్రాంతంలో అక్షయ పాత్ర, గ్రామీణ ప్రాంతంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్లకు అదనపు వేతనాలు అందించి సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీంను అమలు చేస్తా మని కలెక్టర్ తెలిపారు.

**జంగేడు ప్రభుత్వ పాఠశాల సందర్శన**

భూపాలపల్లి పట్టణంలోని జంగేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే గండ్ర, కలెక్టర్ భవేశ్‌మిశ్రా సందర్శిం చారు. విద్యార్థులకు వారి భవిషత్ లక్ష్యాల గుర్తింపు కార్డు లను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, ఎంపీపీలు, జడ్పీటీసీ లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనరసింహారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రమేశ్‌గౌడ్, డీఈవో ఎన్ రాంకు మార్, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరు లు పాల్గొన్నారు.

## నాణ్యమైన అల్పాహారం అందించాలి

- పౌష్టికాహారంతో విద్యార్థుల్లో ఏకాగ్రత
- సీఎం బ్రేక్‌ఫాస్ట్ ప్రారంభోత్సవంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

గోవిందరావుపేట, అక్టోబర్6: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిం చిన సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమంలో విద్యార్థులకు నాణ్యమైన అల్పాహా రం అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మండలంలోని పస్రా నాగారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అల్పాహార పథకాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు ఉదయాన్నే పనులకు వెళ్లడంతో పాఠశాలలకు వెళ్లే వారి పిల్లలు ఉపవాసంతో ఉండకుండా ప్రభుత్వం అల్పాహార పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. విద్యార్థులు సరైన ఆహారం తీసుకున్నప్పుడు శక్తి వంతంగా ఎదుగుతారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తెలంగాణ తేజస్సులుగా ఎదగాలని అన్నారు. విద్యార్థులకు సర్కారు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాంలు అందిస్తున్న దని ఆమె తెలిపారు. జిల్లాలో మొదటి దశలో మన ఊరు-మనబడి కా ర్యక్రమం కింద 125 పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దేలా పను లు నిర్వహిస్తున్నట్లు కలెక్టర వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్‌లను ఏర్పాటు చేసి విద్యాబోధన అందిస్తున్నట్లు చెప్పారు. అల్పాహార కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసేలా పాఠశాల మేనేజ్‌మెంట్ కమి టీలు, సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ విజయవం తం చేయాలని సూచించారు. కలెక్టర్ విద్యార్థులకు స్వయంగా అల్పాహా రం అందించి వారితో కలిసి తిని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఈఓతో పాటు ఎంపీడీఓ, తహసీల్దార్, పాఠశాల ప్రధానోపాధ్యాయు డిని కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డీఎస్ వెంకన్న, డీఈఓ పాణిని, డీపీఓ వెంకయ్య, తహసీల్దార్ అల్లం రాజ్‌కు మార్, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, సీడీపీఓ మల్లీశ్వరి, సైన్స్ అధికారి జయ దేవ్, ఎంఈఓ గొంది దివాకర్ పాల్గొన్నారు.



విద్యార్థినులతో కలిసి అల్పాహారం తింటున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

# రామప్ప సరస్సులో చేపలు మస్త్..

- ములుగు మండలంలో బ్యాక్ వాటర్ వద్ద టన్నుల కొద్దీ చేపలు పట్టిన మత్స్యకారులు
- ఇతర రాష్ట్రాలకు ఎగుమతి
- స్థానికులకూ విక్రయం

ములుగురూరల్, అక్టోబర్6: రామప్ప సరస్సు లో మత్స్యకారులు శుక్రవారం మస్తుగ చేపలు ప ట్టారు. సరస్సు ములుగు మండలంలో విస్తరించి ఉండడంతో ములుగు, బరిగలానిపల్లి, రంగారా వుపల్లి, బండారుపల్లి, జీవంతరావుపల్లి, గణేష్‌లా ల్‌పల్లి, గ్రామ శివారులో పెద్ద ఎత్తున చేపలు పట్టా రు. రంగారావుపల్లి సమీపంలో ఉన్న పంపుహౌస్ వద్ద శుక్రవారం చేపల సందడి నెలకొంది. రామ ప్ప చెరువు బ్యాక్‌వాటర్ ఉన్న ఎనిమిది ప్రాంతా ల్లో సుమారు 20 టన్నుల చేపలను పట్టారు. వీటిని ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యాపారులకు విక్రయించేందుకు ఒప్పందం చేసుకోవడంతో వారు భారీ డీసీఎం వాహనాలను చేపలు పట్టే ప్రాంతాలకు తీసుకువచ్చి మత్స్యకారుల నుంచి కిలో రూ.85 చొప్పున కొను గోలు చేశారు. ఒక్కో మత్స్యకారుడు 100 నుంచి 200 కిలోల వరకు చేపలు పట్టారు. రామప్ప సరస్సులోకి తెప్పపై వెళ్తూ వలలు విసురుతూ చేపలు పట్టి ఒడ్డుకు తీసుకువచ్చిన అనంతరం కాంటా వేసి విక్ర యించారు. విషయం తెలుసుకున్న ములుగుతో పాటు చుట్టుపక్కల గ్రామా ల ప్రజలు సైతం చేప లను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా మత్స్య కారులు మాట్లాడుతూ మత్స్య పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో తాము చేపలను పట్టి ఒ ప్పందం చేసుకున్న ప్రకారం వ్యాపారులకు విక్ర యించామన్నారు. కొనుగోలు చేసిన వ్యాపారులు ఇతర రాష్ట్రాలకు చేపలను తరలిస్తారని తెలిపారు.



చేపలను కాంటా వేస్తున్న కార్మికులు



తెప్పపై చేపలను తీసుకువస్తున్న మత్స్యకారుడు. ఇన్‌సెట్‌లో వలలో పడిన చేపలు

# కాంగ్రెస్‌కు ఓటడిగే హక్కు లేదు

- బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తా..
- జడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి



ఏటూరునాగారం: మాట్లాడుతున్న నాగజ్యోతి

ఏటూరునాగారం/కన్నాయిగూడెం, అక్టోబర్ 6: కాంగ్రెస్‌కు ఓటడిగే హక్కు కాంగ్రెస్‌కు లేదని జడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ ములుగుఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. ఏటూరునా గారం లో శుక్రవారం ముఖ్య నాయకులు, కార్య కర్తల సమావేశం నిర్వహించారు. కన్నాయిగూడెం మండలం ఏటూరు నుంచి తుపాకులగూడెం వర కు ఆరు వందల బైకులతో ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమారి లక్ష్మణ్‌బాబు, ఆర్అండ్‌బీ సంస్థ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ తన తండ్రి గన్ను పట్టి ప్రజా సేవ చేస్తే తాను బ్యాలెట్ పేపర్ ద్వారా ఎంపికై సేవ చేస్తానన్నారు. ములుగు నియోజకవర్గంలో గుడిసెలన్నీ పక్కా ఇండ్లుగా మారినపుడే తాను ఇల్లు కట్టుకుంటానన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంలో అనేక స్కాంలు అయ్యా యన్నారు. ఆ పార్టీ నిజమైన లబ్ధిదారులకు అ న్యాయం చేసిందన్నారు. ములుగు నియోజకవ ర్గానికి 5వేల గృహలక్ష్మి కింద ఇండ్లు మంజూరు అయ్యాయన్నారు. ఆనాడు కాంగ్రెస్ ఇండ్లు ఇచ్చి ఉంటే ఈ రోజు ఇన్ని అవసరం ఉండేవా అంటూ ప్రశ్నించారు. పార్టీ సాధించిన విజయాలను ప్రజ లకు నాయకులు, కార్యకర్తలు చెప్పాలని కోరారు. పదేండ్ల కింద ఉన్న ప్రభుత్వం పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వనందున ఈ రోజు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. 2005లో కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేసిందని, ఆనాడు పట్టాలు ఇవ్వకుండా నేడు గిరిజనేతరులకు పట్టాలు రాలే దని అడగడం విడ్డూరంగా ఉందన్నారు. గిరిజ నేతరులందరికీ అన్యాయం చేసింది కాంగ్రెస్ ప్ర భుత్వమేనన్నారు. నన్ను మీరు కడుపులో పెట్టుకు ని చూసుకుంటున్నట్లుగా నేను కూడా మీ అందరి ని కడుపులో పెట్టుకుంటానన్నారు. తనను ఆశీర్వ దించాలని శిరస్సు వంచి నమస్కరిస్తున్నారన్నా రు. ఒకసారి తనకు ఈసారి ఛాన్స్ ఇవ్వాలన్నారు. నన్ను సాదుకున్న మీరే చంపుకున్నా మీరే అంటూ ఉద్వేగానికి లోనయ్యారు. లక్ష్మీనర్సింహారావు మా ట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు చేస్తున్న దుష్ప్రచా రాలను తిప్పి కొట్టాలన్నారు. ఏటూరునాగారంలో రెవెన్యూ డివిజన్ కూడా సాధించు కుందామన్నా రు. సమావేశంలో జడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీపీ అంతటి విజయ, వైస్ ఎంపీ పీ తుమ్మ సంజీవరెడ్డి, ఎంపీ టీసీ కుమ్మ రి స్వప్న, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, శివాలయం కమిటీ చైర్మన్ తాడూరి రఘు, పార్టీ మండల శాఖ అధ్య క్షుడు గడదాసు సునీల్‌కుమార్, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కోనేరు నగేశ్, కూనూరు మహే శ్, వెంకట్రాం నర్సయ్య, దడిగల సమ్మయ్య, కాళ్ల రామకృష్ణ, ఖాజాపాషా, సర్దార్ పాషా, మండలం లోని గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్ ఇన్‌చార్జు లు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరగా, పార్టీ కండు వాలు కప్పి ఆహ్వానించారు. కన్నాయిగూ డెం లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూజారి సత్యనా రాయణ, సీనియర్ నాయకులు చిన్నికృష్ణ, లక్ష్మీ నారాయణ, మధుకర్, వెంకటయ్య, కిశోర్, వెంక టేశ్, రాంబాబు, ముత్తయ్య, కృష్ణప్రసాద్, శోభన్, యూత అధ్యక్షుడు అశోక్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు

కాళేశ్వరం, అక్టోబర 6: మంథనిలో పుట్ట మధు చేపట్టిన ప్రజా ఆశీర్వాద యాత్ర ముగింపు సభలో మండలంలోని కాంగ్రెస్, బీజేపీ నాయకు లు బీజేపీలో చేరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షు డు లింగంపల్లి శ్రీనివాస్, సర్పంచ్ జాడి సురేంద ర్, గ్రామ శాఖ అధ్యక్షులు గోమాస దుర్గయ్య, నా యకుడు కొండగొర్ల సంతోష్ ఆధ్వర్యంలో చంద్రు పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గో మాస సతీశ్, మల్లయ్య, దుర్గమ్మ, బీజేపీ నాయకు లు కొండగొర్ల లింగయ్య, శంకరమ్మ గులాబీ గూ టికి చేరారు. వీరికి జడ్పీ చైర్మన్ పుట్ట మధు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించా రు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇంద్రసేన, నా యకులు గణపతి, మంచినీళ్ల శ్రీనివాస్, వెన్నపురె డ్డి రాజు, వేమునూరి తిరుపతి రెడ్డి, పానిగంటి సంతోష్, మంచినీళ్ల నరేశ్, సంజీవ్ పాల్గొన్నారు.





బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న పుట్ట మధు